మీ సమస్యను
మీడియాకు చెప్పాలని ఉందా?
M.V.S.G.TILAK M.Sc., B.Ed.
Uttarandra Regional Bureau Chief
MANAM daily paper AP & TG
journalist.tilak03@gmail.com
Whatsapp : 9494524365
Please send ur news items,
we will publish it on our platform.
manamepaper.com
సంప్రదించండి



మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
ఉమ్మడి
ఉత్తరాంధ్ర జిల్లాలు
బుధవారం | 24 | జూన్ | 2026 | పేజీలు : 10

# ఎచ్చెర్లకు జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాల


## 37 ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వ ఆమోదం



**ఎచ్చెర్ల / నిమ్మాడ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** ఎచ్చెర్ల నియోజకవర్గంలోని వెనుకబడిన తరగతుల బాలికలకు నాణ్యమైన గురుకుల విద్య అందించాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేసిన నిరంతర కృషి ఫలించింది. మంత్రి ప్రత్యేక చొరవతో ఎచ్చెర్లకు మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల బాలికల పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి అచ్చెన్నాయుడు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో గురుకుల విద్యాసంస్థ అవసరాన్ని సమగ్రంగా వివరించి ప్రభుత్వం నుంచి అనుమతులు సాధించడంలో కీలక పాత్ర పోషించారు. నూతనంగా మంజూరైన ఈ గురుకుల బాలికల పాఠశాల నిర్వహణ కోసం వివిధ విభాగాల్లో మొత్తం 37 పోస్టుల భర్తీకి కూడా ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో విద్యార్థినులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన వసతి, శిక్షణా సౌకర్యాలు అందనున్నాయి. ఎచ్చెర్లకు గురుకుల పాఠశాల మంజూరు కావడం నియోజకవర్గ విద్యా రంగ అభివృద్ధిలో ఒక మైలురాయిగా స్థానిక ప్రజలు అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా బీసీ బాలికలకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించే అవకాశం కల్పించిన మంత్రి అచ్చెన్నాయుడు కృషిని ప్రజలు, బీసీ సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కూడా మంత్రి అచ్చెన్నాయుడు చేసిన కృషిని కొనియాడుతూ, ఎచ్చెర్ల విద్యాభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మరింత మంది పేద విద్యార్థినులు గురుకుల విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకునే అవకాశం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పాఠశాలల సంసిద్ధత, విద్యార్థుల ఆరోగ్యం,నాణ్యమైన విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

### పాఠశాలల పునఃప్రారంభ సంసిద్ధత పై అధికారుల సమీక్ష : ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఆదిత్య వర్మ


2వ పేజీలో


**అల్లూరి జిల్లా పాడేరు , జూన్ 23 ( మనం న్యూస్ ) :** జిల్లాలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలల సంసిద్ధత విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యా ప్రమాణాల మెరుగుదలపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు

## పవన్ కళ్యాణ్‌పై విమర్శలు మానుకోవాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ అన్నారు. పవన్ కళ్యాణ్‌ను కులం, మతంతో ముడిపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని కొందరు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజల మద్దతుతోనే రాజకీయ విజయాలు సాధ్యమవుతాయని, కుల రాజకీయాలతో ఎవరూ ఎదగలేరని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,


2వ పేజీలో

## పరవాడ ఫార్మాసిటీలో అగ్ని ప్రమాదం ఇరువురు కార్మికులు మృతి


2వ పేజీలో

**అనకాపల్లి / పరవాడ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మా సిటీలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇక్కడి దక్షిణ ఎనర్జీ కెమికల్ క ర్మాగారంలో మంటలు చెలరేగ డంతో అక్కడే ఉన్న ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు ప్రమాదంలో చిక్కుకున్నట్లు తెలుస్తోంది.

## ఫ్రెండ్లీ పోలీస్ సింగ్ వ్యవస్థలో భాగంగా సీజ్ చేసిన వాహనాలు అప్పగింత : విశాఖ నగర సిపి

**విశాఖపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థలో భాగంగా సీజ్ చేసిన వాహనాలను ఆయా వాహన యజమానులకు అందించడం జరిగిందనీ విశాఖ పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి తెలిపారు. ఆయన మీడియాకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థలో భాగంగా సీజ్ చేసిన వాహనాలను ఆయా వాహన యజమానులకు అంధించాం. వివిధ నేరాల్లో ఇతరత్రా రూపాల్లో సీజ్ చేసిన వాహనాలను సంవత్సరాల తరబడి పోలీస్ స్టేషన్ లోనే ఉన్న వాహనాలపై దృష్టి సారించడం జరిగింది. ఎక్కువ కాలం వాహనాలు


2వ పేజీలో

# పాఠశాలల సంసిద్ధత, విద్యార్థుల ఆరోగ్యంనాణ్యమైన విద్యా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి

**ఒకటి తరువాయి** ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు గురుకులం ప్రిన్సిపల్స్, ఏటిడబ్ల్యుఎస్ తో సమీక్ష సమావేశం నిర్వహించిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ. గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు తో కలసి ఐటిడిఏ సమావేశం మందిరంలో మంగళవారం ఉదయం విద్యాశాఖలో మార్పులు, విద్య బోధన, పిల్లలకి అందించవలసిన మెనూ, స్కూల్ క్లీయర్నెన్ అధికారుల పనితీరు ఉన్నతాధికారుల పర్యవేక్షణలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.?ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలోనూ విద్యా, వాతావరణం ఉల్లాసంగా ఉండేలా 'స్కూల్ రెడీనెస్ ' కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల నమోదును పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.?పరిశుభ్రమైన ఆహారం ప్రతిరోజు ఏర్పాటు చేసే భోజనం ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు అందించే ఆహారం అత్యంత పరిశుభ్రమైన వాతావరణంలో, నాణ్యతా ప్రమాణాలతో వండాలని స్పష్టం చేశారు. వంట గదులు, తాగునీటి ట్యాంకులను నిరంతరం శుభ్రపరచాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. ఆరోగ్య పరీక్షలు విద్యార్థుల ఆరోగ్యంపై రాజీ పడకూడదని, రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు మరియు వసతి గృహాలలో విద్యార్థులకు క్రమం తప్పకుండా హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల క్రమశిక్షణ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, విధులకు రెగ్యులర్గా హాజరుకావాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల హాజరు శాతంపై నిరంతర నిఘా ఉంటుందని, విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదని హెచ్చరించారు.పాఠశాలల సమస్యల పరిష్కారం పాఠశాలల్లో ఎదురవుతున్న స్థానిక సమస్యలు, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ, స్కూల్ మరమ్మత్తులు, వంటి అంశాలను ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వరమే పరిష్కరించుకోవాలని సూచించారు.?ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు,మనగిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, ఆరోగ్యాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఈ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. స్వయంగా క్షేత్రస్థాయిలో బాకూరు బాల బాలికల స్కూలు వసతి గృహం, గుత్తులపుట్టులో గల బాలికల వసతి, స్కూల్స్ ను పరిశీలించడం జరిగిందని, ఇకపై తరచూ ఆకస్మికతనిఖీలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. బాకూరు గుత్తులు పుట్టు స్కూలు తనిఖీ చేసినప్పుడు చిన్న చిన్న లోపాలు దృష్టిలో ఉన్నాయని, అందులో వంటశాల పరిశుభ్రంగా లేకపోవుట , కూరగాయల నిల్వ ఉంచుటలో లోపలను పరిశీలించడం జరిగిందని, అలాంటివి లేకుండా చూడాలని, హాస్టల్ వార్డెన్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యలపై అడిగి తెలుసుకుని సర్వీస్ రూల్స్ కు సంబంధించిన పెండింగ్ సమస్యలపై పరిష్కార దిశగా ఆలోచిస్తామని, వాటిని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు అలసత్వం వహించరాదని, విద్యార్థులను మన సొంత పిల్లల చూసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు పి.బి.కె పరిమళ, ఏ టి డబ్ల్యూ ఓ, వివిధ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, గురుకులం ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత



**భీమునిపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** మహిళలు మరియు పిల్లల్లో ఆత్మహత్యల నివారణపై ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమిలి ఐసిడి ఎస్ ప్రాజెక్ట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి కె.వి. రామలక్ష్మి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండటం నేటి సమాజంలో అత్యంత అవసరమని పేర్కొన్నారు. కుటుంబ, సామాజిక, ఆర్థిక మరియు వ్యక్తిగత కారణాల వల్ల ఒత్తిడి, ఆందోళన, నిరాశ వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని తెలిపారు. అనంతరం ప్రాజెక్ట్ పరిధిలో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు, అంగన్‌వాడీ సేవలు, పోషణ కార్యక్రమాలు, కిశోరి వికాసం, బేటీ బచావో బేటీ పడావో మరియు ఇతర శాఖ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీదేవి జిల్లా బాలల సంరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ దాసరి చంద్రశేఖర్, సోషల్ వర్కర్ నరేంద్ర, చైల్డ్ హెల్ప్‌లైన్ కేస్ వర్కర్ గిరిబాబు, సూపర్‌వైజర్లు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్‌పై విమర్శలు మానుకోవాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ


**ఒకటి తరువాయి** రాష్ట్రంలోకి వస్తున్న పెట్టుబడులను చూసి ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు దిగుతున్నాయని ఆరోపించారు. విశాఖతో పాటు ఉత్తరాంధ్ర ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, కొత్త పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల కోసం పనిచేసే నాయకుడని, ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. గతంలో అతిగా మాట్లాడిన నాయకులు రాజకీయంగా కనుమరుగైపోయారని వ్యాఖ్యానించారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి, "పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఎక్కడి నుంచైనా పోటీ చేసే దమ్ము ఉన్న నాయకుడు. కానీ జగన్‌కు పులివెందుల కాకుండా మరో నియోజకవర్గం నుంచి పోటీ చేసే ధైర్యం ఉందా?" అని సవాల్ విసిరారు.వైసీపీ నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని, రాజకీయ బురదజల్లే సంస్కృతిని విడనాడాలని సూచించారు. అలాగే విశాఖను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో బీచ్ షాక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విశాఖపట్నం విమానాశ్రయాన్ని విజయనగరం జిల్లాకు తరలించే అంశంపై కూడా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

# ఫ్రెండ్లీ పోలీస్ సింగ్ వ్యవస్థలో భాగంగా సీజ్ చేసిన వాహనాలు అప్పగింత : విశాఖ నగర సిపి



**ఒకటి తరువాయి** అలాగే ఉండిపోతే దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.నెలల తరబడి ఉండిపోయిన వాహన యజమానులను గుర్తించడం జరిగింది.గత రెండేళ్ల కాలంగా విశాఖ సిటీ పరిధిలో వెహికల్స్ రిటర్న్ మేళాను చేపడుతున్నాం.ఇప్పటి వరకు ఐదు విడతల్లో యజమానులకు వాహనాలను ఇవ్వడం జరిగింది.మొదటి విడతలో 122 ,రెండవ విడతలో 320 వాహనాలను యజమానులకు అప్పగించాం.మూడు ,నాలుగు, ఐదవ విడతల్లో 1080 వాహనాలకు రిలీజ్ చేశాం. మంగళవారం జరిగిన 6 వ విడతలో అత్యధికంగా 538 ని వాహనాలను అప్పగించడం జరుగుతుందన్నారు.లా అండ్ ఆర్డర్, క్రైం,ట్రాఫిక్ విభాగాల నుండి సీజ్ చేసిన వాహనాలను రిలీజ్ చేస్తున్నామన్నారు.

# పరవాడ ఫార్మాసిటీలో అగ్ని ప్రమాదం ఇరువురు కార్మికులు మృతి



**ఒకటి తరువాయి** ఫార్మసిటీలో మరో పరిశ్రమలో ప్రమాదం, అచ్యుతాపురం గోవాడ గ్రామాలకు చెందిన ఇద్దరు కార్మికులు వెంకటేష్ ,త్రినాధులు మృతి చెందినట్లు తెలిసింది.పరవాడ ఫార్మసిటీలో అగ్నిప్రమాదం పై స్పందించిన హోం మంత్రి అనిత. అనకాపల్లి జిల్లా కలెక్టర్,ఎస్పీలతో ఫోన్లో మాట్లాడి ప్రమాదంపై ఆరా తీశారు.అగ్ని ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన హోం మంత్రి అనిత.సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది.. హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

### 25 నుండి బొల్లి వ్యాధిపై ఉచిత వైద్య శిబిరం

**భీమునిపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** జూన్ 25 న నిర్వహించబడే ప్రపంచ బొల్లి వ్యాధి నివారణా దినోత్సవం సందర్భంగా, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) వైద్య కళాశాల మరియు ఆసుపత్రి చర్మవ్యాధుల విభాగం ఆధ్వర్యంలో జూన్ 25 నుండి జులై 1వ తేదీ వరకు "విటిలిగో అవగాహన వారోత్సవాలు" నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి డాక్టర్ ప్రొఫెసర్ రాహుల్ రే తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా "వివక్ష నుండి విజయానికి" అనే నినాదంతో బొల్లి వ్యాధి పట్ల సమాజంలో అవగాహన కల్పించనున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వారోత్సవాలు సందర్భంగా విటిలిగో(బొల్లి మచ్చలు) ఉన్న రోగులకు ఉచిత వైద్య సంప్రదింపులతో పాటు అవసరమైన పరిశోధన పరీక్షలు, కౌన్సిలింగ్ సేవలు అందిస్తామని, అదనంగా, ప్రతి రోగి శరీర పరిస్థితికి అనుగుణంగా అధునాతన చికిత్సా విధానాలపై ప్రత్యేక సలహాలు మరియు చికిత్సలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే జూన్ 25న భీమిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్, భీమిలిలో రోగుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం, మధురవాడ ప్రాంతంలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం నిర్వహిస్తామన్నా రు. ఈ ఉచిత శిబిరంలో రోగులు ఉచితంగా చర్మవ్యాధుల చికిత్స, రక్తపోటు(బిపి) మరియు రక్తంలో చక్కెర స్థాయి(షుగర్) పరీక్షలను పొందవచ్చునని చర్మవ్యాధుల ఆయన తెలిపారు.

### విశాఖ ఫార్మా సిటీ అగ్ని ప్రమాద ఘటనపై సీఎం చంద్రబాబు విచారం

- జిల్లా అధికారులతో మాట్లాడిన ముఖ్యమంత్రి
- బాధితులను ఆదుకోవాలని సీఎం ఆదేశం

**అమరావతి , జూన్ 23 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పరవాడలోని ఫార్మా సిటీలోని దక్షిణ్ ఎనర్జీలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఇద్దరు కార్మికుల మృతిపై సీఎం తన సంతాపం తెలియచేశారు. జిల్లా అధికారులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరుపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఫార్మా సిటీ అగ్నిమాపక కేంద్రం నుంచి రెండు, పరవాడ నుంచి మరొక అగ్ని మాపక శకటాలు చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చాయాని అధికారులు సీఎంకు వివరించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని సూచించారు.

# విశాఖ తీరంలో భూ దోపిడీపై సమగ్ర విచారణ జరపాలి

**విశాఖపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** రాష్ట్రంలో పాలకుల పారదర్శకత లోపించిన నిర్ణయాలు, సహజ వనరుల అడ్డగోలు ధారపోత, మరియు విఫలమౌతున్న రాజకీయ వ్యూహాలపై తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విశాఖపట్నం బీచ్ రోడ్డులోని కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించడంలో జరిగిన అంతర్గత మతలబులపై శాసనసభ పిటిషన్ల కమిటీ చైర్మన్ కె. రఘురామకృష్ణంరాజుకు సమర్పించిన వినతి పత్రాలతో ఆయన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించారు. కమిటీ సభ్యులు గంటా శ్రీనివాసరావు, పి.విష్ణు కుమార్ రాజు వారు కూడా పాల్గొన్నారు. ఇదే తరుణంలో గూగుల్ డేటా సెంటర్ వనరుల దోపిడీపై టీడీపీ రాజకీయ భవిష్యత్ పై ఆయన సంధించిన ప్రశ్నలు ఇప్పుడు రాజకీయ, సామాజిక వర్గాల్లో సంచలనం గా మారాయి. విశాఖపట్నం మహారాణి పేట లో టి ఎస్ నంబర్ 1200 లో గల అత్యంత ఖరీదైన భూమిని వరుణ్ హాస్పిటలిటీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కు తాజ్ మహల్ హోటల్, ఐటి ఆఫీస్ స్పేస్ కోసం కేటాయించడం వెనుక భారీ కుంబకోణం దాగి ఉందని బి. వి. రామ్ ఆరోపించారు. ఇదే తరుణంలో రాష్ట్ర రాజకీయాలపై స్పందించిన బి.వి.రామ్,



తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నారా లోకేష్ తీసుకుంటున్న అనాలోచిత, వైఫల్య నిర్ణయాల వల్లే రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ తన ఉనికిని కోల్పోయి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే స్థితికి చేరిందని ఎండగట్టారు. నందమూరి వంశం నుండి జూనియర్ ఎన్టీఆర్ క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చి పార్టీ పగ్గాలు చేపడితేనే టీడీపీకి మళ్ళీ అసలైన ప్రజాబలం, పూర్వవైభవం వస్తాయని రామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పప్పూరు నికుంజ్, బొలినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో కేసు నిందతుడికి కఠిన కారకార శిక్ష.50 వేలు జరిమానా

**విశాఖ సిటీ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** మైనర్ బాలిక పై లైంగిక దాడికి పాల్పడిన కేసులో పోక్సో కోర్టు సంచలన తీర్పు, నిందితుడి(కోన సునీల్) కి కఠిన కారాగార జీవిత ఖైదు మరియు రూ.50,000/- జరిమానా , అందులో రూ.10,000/- ప్రభుత్వానికి, రూ.40,000/- బాధితురాలికి నష్ట పరిహారంగా ఇవ్వాలని, ప్రభుత్వం రూ.2,00,000/- నష్ట పరిహారంగా బాధితురాలికి న్యాయస్థానం. తీర్పు వెల్లడించారు.2022 లో కంచరపాలెం పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటనలో ఫిర్యాదురాలు తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ సభ్యులతో కలిసి వారు నివాసం ఉంటున్న దగ్గరలో గల బంధువుల ఇంటికి హాఫ్ శారీ వేడుకకు వెళ్లారు, ఆ వేడుకలో 05 వ తరగతి చదువుతున్న తన కుమార్తె మరియు బాధితురాలు (11) పై రంగుల నీళ్లు పడగా, శుభ్రం చేసుకొనుటకు ఆ మైనర్ బాలిక వారు నివాసం ఉంటున్న ఇంటికి వెళ్లగా, మైనర్ బాలికకు వరుసకు బాబాయి అయ్యే నిందితుడు వారి ఇంటిలో చొరబడి, బాత్రూంలో ఉన్న మైనర్ బాలికను మరొక గదిలోనికి తీసుకు వెళ్లి, అత్యాచారానికి పాల్పడ్డాడు, మైనర్ బాలిక సోదరుడు రాగా, అది చూసి నిందితుడు అక్కడ నుండి పరారు కావడం జరిగినది, జరిగిన విషయం బాధితురాలు తన తల్లికి తెలియజేయగా, ఆమె స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వడం జరిగినది, పై విషయం పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగినది. మంగళవారం ఈ కేసులో విశాఖపట్నం పోక్సో కోర్టు జడ్జి విచారణ ముగిసిన తర్వాత నిందితుడు కోన సునీల్ కు కఠిన కారాగార జీవిత ఖైదు మరియు రూ.50,000/- జరిమానా , అందులో రూ.10,000/- ప్రభుత్వానికి, రూ.40,000/- బాధితురాలికి నష్ట పరిహారంగా ఇవ్వాలని, ప్రభుత్వం రూ.2,00,000/- నష్ట పరిహారంగా బాధితురాలికి ఇవ్వాలని తీర్పు వెల్లడించారు.

# ఉన్నతమైన ఆశయంతో ముందుకు సాగాలి..సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలి

**అనకాపల్లి / చోడవరం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** జిల్లా బాల సంరక్షణ విభాగము ఆధ్వర్యంలో, మంగళవారం రావికమతం ప్రాజెక్ట్, చోడవరం మండలం, అంబేరు పురం లో "జీవితం అమూల్యమైనది ఆశయంతో ముందుకు సాగాలి" అను కార్యక్రమంలో భాగంగా మహిళలు మరియు పిల్లలు ఆత్మహత్యల నివారణ పై ప్రభుత్వం చేపట్టిన నెల రోజులు అవగాహన కార్యక్రమంలో భాగంగా అంబేరుపురం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పి.మంగా మాట్లాడుతూ విద్యార్థులు మరియు



తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, చదువు ఒత్తిడి, కుటుంబ సమస్యలు, నిరాశ, ఆందోళన వంటి కారణాలు మానసిక సమస్యలకు దారి తీయవచ్చని వివరించారు. ఆత్మహత్య అనేది ఎప్పటికీ సమస్యలు పరిష్కారం కాదని జీవితంలో ఎదురయ్యే సవాలుకు ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని తెలపడం జరిగింది. ఏదైనా సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు స్నేహితులకు లేదా సంబంధిత అధికారులతో మాట్లాడాలని, మనసులోనే బాధను దాచకోకూడదని తెలిపారు, అలాగే బాలల హక్కులు, బాలల రక్షణ, సంబంధించిన చట్టాలు, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్స్ 1098,181,14416,100, వివరించడం జరిగింది. కార్యక్రమంలో సైకాలజిస్ట్ అనిల్ కుమార్,వి ఆర్ పి ముత్యాల నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గౌరీపట్నం నర్సరీని సందర్శించిన సీసీఎఫ్



**అనకాపల్లి /చోడవరం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని గౌరీపట్నంలో ఏర్పాటుచేసిన అటవీ శాఖ నర్సరీని సర్కిల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఎల్ కె వి రాజు సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న వివిధ రకాల మొక్కలు, వాటి నిర్వహణ విధానాలను పరిశీలించారు. మొక్కల నాణ్యత, సంరక్షణ చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మరిన్ని మొక్కల ఉత్పత్తి చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లోయమ్. సోమసుందరం జిల్లా ఫారెస్ట్ అధికారి అనకాపల్లి ఢ కె. జగదీశ్వరావు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సోషల్ ఫారెస్ట్ ఢ సిహెచ్.సింహాచలంపడాల్ టెరిటోరియల్, డి వై ఆర్ ఓ స్వర్ణలత , జె.రమణ ఎఫ్ ఎస్ ఓ. ఎస్ ఎఫ్ చోడవరం అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎల్ఓల నిర్లక్ష్యం ఓటర్లకు శాపం

**- నిబంధనలకు విరుద్ధంగా సర్వే**

**- పనులు మానుకుని పరుగులు తీస్తున్న ఓటర్లు**

**అనకాపల్లి / చీడికాడ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి ఓటర్ లను సర్వే చేయాలని బిఎల్ఓ లకు ఆదేశాలు జారీ చేస్తే బి ఎల్ వో లు సచివాలయాల కే పరిమితం కావడంతో ఓటర్ లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండల కేంద్రంలో బిఎల్వోలు ప్రభుత్వం నిర్దేశించిన పత్రాలను ఓటర్లకు అందించి వారి వద్ద నుండి తగిన ధ్రువ పత్రాలు తీసుకొని ఓటర్లను సరిచేయాల్సిన బాధ్యత బి ఎల్ ఓ లకు ప్రభుత్వం కల్పించింది. ప్రతి బిఎల్వో వారి కేటాయించిన పరిధిలో ఇంటింటికి తిరిగి పత్రాలు పంపిణీ చేయాల్సి ఉంది కానీ చీడికాడ మండల కేంద్రంలో బి ఎల్ వో లు ప్రైవేట్ వ్యక్తుల ద్వారా పంపిణీ చేయిస్తున్నారు. ప్రైవేట్ వ్యక్తులు కొంతమందికి పత్రాలు ఇస్తున్నారు కొంతమందికి ఇవ్వడం లేదని ఆరోపణలు లేకపోలేదు.

మాకెందుకు పత్రాలు రాలేదంటే సచివాలయానికి వచ్చి తీసుకోండి. పత్రాలు పూర్తిచేసి ధ్రువీకరణ పత్రలతో సచివాలయాలకు అందజేయండి అంటూ ప్రైవేట్ వ్యక్తులు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాకుండా ఓటర్లపై దురుసుగా ప్రవర్తిస్తున్న ఘటనలు లేకపోలేదు. బి ఎల్ ఓ లు ఇంటింటికి తిరగడం మానేసి సచివాలయంలోనే కూర్చుని ఓటర్లను ధ్రువీకరణ పత్రాలు పట్టుకుని రావాలంటే ఆదేశాలు జారీ చేస్తుండడంతో పనులు మానుకుని ఓటర్లు సచివాలయాలకు పరుగులు తీస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటింటికి వెళ్లి నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసిన మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాలను తుంగలోకి తొక్కి బి ఎల్ ఓ లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని నిబంధనలను పాటించడం లేదని అయినా అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ విషయమై మనం ప్రతినిధి చీడికాడ తహసిల్దార్ కిషోర్ లింకన్ ను ఫోన్లో సంప్రదించగా తన దృష్టికి రాలేదని బిఎల్ఓ లకు ఆదేశిస్తామని ఇంటింటికి వెళ్లి నమోదు చేయాలని ఆయన తెలిపారు

# ఆటో ఫెడ రేషన్ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయండి : రాష్ట్ర నేత కోన పిలుపు

**అనకాపల్లి , జూన్ 23 ( మనం న్యూస్ ) :** ఆగస్టు 8,9 తేదీల్లో విశాఖ లో జరిగే ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ( ఏఐటీయూసీ) రాష్ట్ర 4వ, మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు కోన లక్ష్మణపిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణం లో చోడవరం బస్ స్టాండ్ వద్ద జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో అండ్ మోటార్ కార్మికులు అనేక సమస్యల తోసతమతమవుతున్నారు. ప్రభుత్వాలు వాహన మిత్ర హిత హామీని (?15,000 ఇస్తామని) తుంగలో తొక్కాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీవో నెంబరు 21,31 తో డ్రైవర్లపై ?10,000 లు భారీ జరిమానాలు వేసి ఉరితాడు తగిలిస్తు న్నాయి. ఉచిత ఆర్టీసీ మహిళలకు ఫ్రీ బస్సు (స్త్రీ శక్తి పథకం) వల్ల ఆటో,మోటార్ కార్మికులు 60% దాకా ఆదాయాన్ని కోల్పోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోలు, డీజీలు, సీఎన్జీ గ్యాస్, నిత్యవసర






వస్తువులు ధరలను పెంచి తీవ్రమైన ఆర్థిక భారం వేస్తున్నాయి. అమ్మ పెట్టదు అడుక్కునివ్వదు అని సామెత గుర్తు చేశారు.

ఫెడ రేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి లు పెద్దిరెడ్ల నాగేశ్వరరావు,కోరిబిల్లి జగదీష్ మాట్లాడుతూ 15,000 వాహన మిత్ర 11 లక్షల మంది ఆటో, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లందరికీ ఇవ్వాలన్నారు.జీవో నెంబరు 21,31ను వెంటనే రద్దు చేయాలి. చెల్లిస్తున్న పన్నుల నుండి 1% సెస్ ( సి ఈ ఎస్ ఎస్) కలెక్ట్ చేసి ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.ఉచిత ఆర్టీసీ స్త్రీ, శక్తి పథకం వల్ల ఆదాయం కోల్పోయిన డ్రైవర్లకు నెలకు ప్రత్యేక జీవన భృతి కల్పించాలి. పెంచిన పెట్రోల్, డీజిల్, సీఎన్జీ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి. ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపుల నుండి డ్రైవర్లకు చట్టపరమైన రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమం లో అప్పన్న దొర, మామిడి శంకర రావు, బల్లిరెడ్డి దేవుడు బాబు, కాంగ్రేగుల ఉమా, గండి బోయిన ప్రసాద్, అచ్యుతరావు, మోహన్ రావు, నారాయణ,నాయుడు, సతీష్, పల్ల నూకరాజు, కె శ్రీను, పాల్గొన్నారు

# గీతంలో ప్రవేశాలకు జూన్ 28న గ్యాట్-2026



**విశాఖపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ద్వారా విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మశీ, పారామెడికల్, ఆర్కిటెక్చర్, లా, మేనేజ్మెంట్, హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ లలో యుజి మరియు పిజి కోర్సులలో ప్రవేశాలకు జూన్ 28వ తేదీన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష గీతం అడ్మిషన్ టెస్ట్ (గ్యాట్-2026) నిర్వహిస్తున్నామని, దీనికి సంబంధించి జూన్ 26వ తేదీ లోగా ధరఖాస్తు చేసుకోవాలని గీతం ప్రో-వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తెలిపారు. మంగళవారం తేది:23-06-2026న నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన ప్రవేశ పరీక్ష విధానం, కోర్సులు, విద్యార్థులకు అందిస్తున్న స్కాలర్‌షిప్‌ల వివరాలను వెల్లడించారు. గీతంలో ప్రవేశాలు గీతం అడ్మిషన్ టెస్ట్-2026 (గాట్-2026) లో విద్యార్థులు సాధించిన ప్రతిభ ఆధారంగా ఉంటాయని, జేఈఈ, సియుఈటి మరియు క్యాట్ వంటి గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి ప్రవేశ పరీక్షల్లో ఉత్తమ స్కోర్లు సాధించిన అభ్యర్థులకు గ్యాట్ పరీక్ష నుండి మినహాయింపు ఉంటుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన నగరాల్లో జూన్ 28వ తేదీన ఆన్‌లైన్ విధానంలో గ్యాట్-2026 నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. గీతం విశ్వవిద్యాలయం అందిస్తున్న ఫార్మశీ మరియు మేనేజ్‌మెంట్ కోర్సులకు ప్రతిష్ఠాత్మకమైన ఎన్‌బిఎ గుర్తింపును లభించిందని, ఇది విశ్వవిద్యాలయం అందిస్తున్న ఉన్నత విద్యా ప్రమాణాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఆలోచనా దృక్పథాన్ని పెంపొందించడానికి మరియు వారి కెరీర్ అవకాశాలను విస్తృతం చేయడానికి మడు క్యాంపస్‌లో "లిబరల్ ఎడ్యుకేషన్" పాఠ్యప్రణాళికను విజయవంతంగా అమలు చేస్తున్నామని, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక క్యాంటమ్ టీచింగ్ ప్రయోగశాలను గీతంలో ఏర్పాటు చేస్తోందని ఆయన వెల్లడించారు. ఈ ఏడాది నుంచి గీతం హైదరాబాద్ ప్రాంగణంలో 4 సంవత్సరాల బిఇడి కోర్సు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్యాట్-2026 మరియు ఇతర గుర్తింపు పొందిన ప్రవేశ పరీక్షలలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ ఆధారంగా గీతం అండర్ గ్రాడ్యుయేట్(యుజి) మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) కోర్సులు ట్యూషన్ ఫీజుపై 100 శాతం వరకు మెరిట్ ఆధారిత స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నామన్నారు. దీనితో పాటు క్రీడా స్కాలర్‌షిప్‌లు, భారత నౌకాదళం (ఇండియన్ నేవీ), సిఆర్‌పిఎఫ్ మరియు భారత వైమానిక దళం (ఇండియన్ ఎయిర్‌ఫోర్స్) సిబ్బంది మరియు వారి కుటుంబాల సేవలను గుర్తిస్తూ పబ్లిక్ సర్వీస్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నామని వెల్లడించారు. ఆసక్తి గల విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ధకఖాస్తు విధానం, అర్హత ప్రమాణాలు మరియు పరీక్షా కేంద్రాలు పూర్తి వివరాల కోసం గీతం వెబ్‌సైట్ www.gitam.edu ను ఆన్‌లైన్ ధరఖాస్తూ చేసుకోవాలని సూచించారు. ఈ విలేఖరుల సమావేశంలో గీతం జిఐఎస్‌బి డీన్ ప్రొఫెసర్ రాజా ఫణి పప్పు, జిఐఎస్‌ఎస్ డీన్ ప్రొఫెసర్ అనంతరామకృష్ణ, ఆర్కిటెక్చర్ డీన్ విభూతి సత్యదేవ్, ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ జి.శ్రీనివాస్, వివిధ కళాశాల డీన్‌లు పాల్గొన్నారు.

# మధురవాడ జోన్ లో జూన్ 30న బహిరంగ వేలం నిర్వహణ

**జివిఎంసి జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు**



**విశాఖపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మధురవాడ జోన్ పరిధిలో రోజు వారి మార్కెట్ , ఆదివారపు సంత ఆశీలు వసూలు చేసుకోనుటకుగాను జూన్ 30వ తేదీన ఉదయం 11 గంటలకు మధురవాడ జోన్ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని మధురవాడ జోనల్ కమిషనర్ అయ్యప్పనాయుడు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మధురవాడ జోన్ పరిధిలో రోజు వారి మార్కెట్ , ఆదివారపు సంత ఆశీలు వసూలు చేసుకొనుటకుగాను తేది.01.08.2026 నుండి లేదా ఇచ్చిన తేది నుండి తేది.31.03.2027 వరకు గుత్తకు ఇచ్చుటకు ధరావత్తు రూ.7,00,000/- (అక్షరముల ఏడూ లక్షల రూపాయలు) తో హాజరై, తేది 30-06-2026 ఉ.గం. 11 లకు జరుగు వేలం పాటలో పాల్గొనవచ్చు నని మధురవాడ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. పైన తెలిపిన బహిరంగ వేలములు, జోనల్ కమిషనర్ లేదా కమిషనర్ వారి అనుమతి పొందిన అధికారి వారిచే నిర్వహించబడునని, ఏదైనా అనివార్య కారణముల వలన, వేలం ప్రక్రియ వాయిదా పడినచో, మరుసటి పని దినమున లేదా నిర్ణయించబడిన తదుపరి తేదిన నిర్వహిం చబడునని ఆయన తెలిపారు. వేలంపాట కు సంబంధించిన కాపీను ప్రధాన కార్యాలయము, జోనల్ కార్యాల యముల నోటీసు బోర్డుల లో, మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ వెబ్ సైట్ లో ప్రదర్శించబడునని జోనల్ కమిషనరు తెలిపారు. కావున ఆసక్తి గల వేలంపాట దారులు ఇతర వివరముల కొరకు మధురవాడ జోనల్ కార్యాలయములో గల జోనల్ కమిషనర్ / రెవిన్యూ అధికారులను కార్యాలయ పనివేళల్లో సంప్రదించవచ్చునని జోనల్ కమిషనర్ తెలిపారు.

# ఏసీ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణం..బంపర్ ఆఫర్



**ఆనందపురం , జూన్ 23 ( మనం న్యూస్ ):** ఆంధ్రప్రదేశ్‌లో మహిళలకు అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకాన్ని మరింత విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ మేరకు రానున్న రోజుల్లో ఏసీ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. స్త్రీశక్తి పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 73.62 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు నమోదయ్యాయని, మహిళల నుంచి ఈ పథకానికి విశేష ఆదరణ లభిస్తోందని ఆయన తెలిపారు. పథకం విజయవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆధారిత ఏసీ బస్సులను కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది . మరోవైపు దివ్యాంగుల కోసం అమలు చేస్తున్న 'దివ్యాంగ శక్తి' పథకానికి కూడా మంచి స్పందన లభిస్తోంది. మహిళల ప్రయాణ భారం తగ్గించడంతో పాటు ప్రజా రవాణా వినియోగాన్ని పెంచడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రకటనతో మహిళా ప్రయాణికుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

# పరవాడ ఇండస్ట్రియల్ పార్క్ దక్షిణ్ ఎనర్జీ బాధితులకు అన్ని విధాల న్యాయం చేస్తాం

**- కలెక్టర్, డీఎస్పీ సహా అధికారులు బాధిత కుటుంబికల తోనూ కంపెనీ యాజమాన్యం తో చర్చలు జరుపుతున్నారు**
**- నిర్లక్ష్యం ఉంటే కంపెనీ యాజమాన్యంపై కఠిన చర్యలు**
**- జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు**



**అనకాపల్లి , జూన్ 23 ( మనం న్యూస్ ):** ఈనెల 23.తేదీ మంగళవారం తెల్లవారుజామున అనకాపల్లి జిల్లా, పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని, పరవాడ ఇండస్ట్రియల్ పార్క్ లో దక్షిణ ఎనర్జీ కెమికల్ కంపెనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృత్యువాత పడిన ఇద్దరు కార్మికుల కుటుంబ సభ్యులను, పరవాడ ఫార్మాసిటీలోనూ, అలాగే విశాఖ కేజీహెచ్ వద్ద జనసేన విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పరామర్శించారు. అధికారులు, కంపెనీ ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులతో చర్చించి ఘటనకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వపరంగానూ, అటు కంపెనీ యాజమాన్యం నుండి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ఘటనలో యాజమాన్యం నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా పరవాడ ఫార్మాసిటీ వద్ద, అనంతరం విశాఖ నగరంలో కేజీహెచ్ వద్ద ఎమ్మెల్యే రమేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ ఫార్మా సిటీలో ఇలాంటి దురదృష్ట ఘటనలు తరచూ జరగడం అత్యంత ఆవేదన కలిగిస్తోందని, ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇలాంటి ఘటనలు జరగడం ఆందోళన కలిగిస్తుందోన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఇలాంటి ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికార యంత్రానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇంకా ప్రమాదాలు జరుగుతుండటం విచారకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాలుష్యం నివారణ, పరిశ్రమల్లో ప్రమాదాల అరికట్టడంపై ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని స్పష్టం చేశారు. అయితే ఈ ఘటనపై మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి ప్రమాదానికి గల కారణాలపై జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు చేపడతారని వివరించారు. కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యం ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏదేమైనా ఘటన జరిగిన వెంటనే ఆ కంపెనీ యాజమాన్యం ప్రతినిధులు చర్యలు చేపట్టాల్సి ఉందని, అలాకాకుండా వారు పరారు కావడం సరైనది కాదని పేర్కొన్నారు. దీనిపై కంపెనీ యాజమాన్యాన్ని ప్రశ్నించగా, భయపడి వేరేచోటకు వెళ్ళినట్లు వారు చెప్పారని ఎమ్మెల్యే వివరించారు. ఈ ప్రమాదంలో చోడవరం సమీపంలోని గోవాడ గ్రామానికి చెందిన 34 ఏళ్ల వేపాడ వెంకటేష్ దుర్మరణం చెందగా, అతనికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారని వారంతా అనాధలు అయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. అలాగే అచ్యుతాపురం మండలం జగ్గన్న పేటకు చెందిన 24 ఏళ్ల బోడెపు త్రినాథ్ అసువులు బాయడంతో అతని కుటుంబం రోడ్డున పడిందని వాపోయారు. మృతి చెందిన వెంకటేష్, త్రినాధులను తీసుకురాలేకపోయినా ఆ కుటుంబాలకు మంచి ఆర్థిక తోడ్పాటు అందించి ఆదుకుంటామని ఎమ్మెల్యే రమేష్ బాబు హామీ ఇచ్చారు. ఫార్మాసిటీలలో కంపెనీ యాజమాన్యాలు కార్మికుల రక్షణ కోసం పటిష్ట చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమేష్ బాబు సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# నియోజకవర్గ 14 కీలక సమస్యలపై పిటిషన్స్ కమిటీ ముందు గళమెత్తిన పల్లా

**రెవెన్యూ, ఏపీఐఐసీ, పట్టణాభివృద్ధి శాఖలకు సంబంధించిన పెండింగ్ సమస్యలకు రెండు నెలల్లో పరిస్కారం చూపిస్తామని కమిటీ హామీ : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**




**విశాఖపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ స్పీకర్, శాసనసభ పిటిషన్స్ కమిటీ ఛైర్మన్ కనుమూరు రఘురామకృష్ణంరాజు అధ్యక్షతన నిర్వహించిన పిటిషన్స్ కమిటీ సమావేశంలో గాజువాక నియోజకవర్గంలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పలు ప్రజా సమస్యలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సమగ్రంగా ప్రస్తావించారు. భూ సేకరణ బాధితుల పరిహారం, నిర్వాసితుల పునరావాసం, 22-ఏ సమస్యలు, పరిశ్రమల వల్ల ప్రభావితమైన కుటుంబాల హక్కులు, భూ క్రమబద్ధీకరణ, మత్స్యకారుల జీవనోపాధి, ఉక్కు నిర్వాసితుల సమస్యలు, గ్రామసభ తీర్మానాల అమలు తదితర అంశాలను కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. గాజువాక ప్రజలు ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న సమస్యలను శాఖల వారీగా వివరించిన పల్లా, ప్రతి అంశానికి నిర్దిష్ట గడువులతో పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు.

### దశాబ్దాలుగా నివసిస్తున్న కుటుంబాలకు భరోసా కల్పించాలి

చినగంట్యాడలోని కుంచమాంబ కాలనీ, కూర్మన్నపాలెంలోని రాసలమ్మ కాలనీ, మిందీలోని గుడివాడ అప్పన్న కాలనీ, వడ్లపూడిలోని సిద్ధార్థనగర్ ప్రాంతాల్లో వందలాది కుటుంబాలు దశాబ్దాలుగా నివసిస్తున్నప్పటికీ నీటి వనరుల భూముల పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పల్లా కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఉన్న ఇళ్లకు జీవో-30 తరహాలో క్రమబద్ధీకరణ కల్పించి, రిజిస్ట్రేషన్లు, భవన అనుమతులు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై ప్రధాన కార్యదర్శికి ప్రత్యేక సిఫార్సులు పంపాలని, అవసరమైతే కేబినెట్ ఆమోదంతో ప్రత్యేక విధానం తీసుకురావాలని సూచించారు. దీనిపై పిటిషన్స్ కమిటీ సానుకూలంగా స్పందించి 90 రోజుల్లో కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించింది.

### ఫార్మాసిటీ నిర్వాసితులందరికీ పునరావాసం కల్పించాలి

ఎదురువానిపాలెం, కొత్తపాలెం, లెమర్తి అగ్రహారం ప్రాంతాలకు చెందిన అర్హులైన కుటుంబాలకు ఇప్పటికీ ఇళ్ల స్థలాలు కేటాయించలేదని పల్లా తెలిపారు. అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి పునరావాస హక్కు కల్పించాలని కోరారు. రెండు నెలల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి మిగిలిన లబ్ధిదారులకు స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించింది.

### 22-ఏలో చిక్కుకుని విలవిలలాడుతున్న కాలనీలు

వడ్లపూడి, చినగంట్యాడ, కూర్మన్నపాలెం, మిందీ, పెద్దగంట్యాడ, జగ్గరాజుపేట ప్రాంతాల్లోని నివాస కాలనీలు 22-ఏ జాబితాలో ఉండటంతో ప్రజలు కొనుగోలు, విక్రయాలు, రుణాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పల్లా వివరించారు. వడ్లపూడిలోని శ్రీ నిలయం అపార్ట్‌మెంట్ సహా పలు కాలనీల సమస్యలను ప్రస్తావిస్తూ అర్హమైన నివాస ప్రాంతాలను 22-ఏ నుంచి తొలగించాలని కోరారు. గ్రామాల వారీగా పరిశీలించి నివేదిక సమర్పించాలని కమిటీ అధికారులను ఆదేశించింది.

### నకిలీ ఆర్-కార్డుల వల్ల అసలైన నిర్వాసితులకు నష్టం

ఉక్కు నిర్వాసితుల ఆర్-కార్డుల డిజిటలైజేషన్ సమయంలో నకిలీ కార్డులు చొరబడినట్లు వచ్చిన ఫిర్యాదులను పల్లా కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్య పరిష్కారానికి రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి, సంబంధిత ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన పిటిషన్స్ కమిటీ, అనుమానాస్పదంగా ఉన్న 486 డౌట్‌ఫుల్ ఆర్-కార్డుల వ్యవహారాన్ని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది.

### టీడీఆర్‌లు, పరిహారం కోసం ఏళ్లుగా నిరీక్షణ

కనితి రోడ్డు, పాత గాజువాక ప్రాంతాలతో పాటు గాజువాకలో రోడ్ల విస్తరణ, డ్రైనేజీలు, ట్రాఫిక్ ఐలాండ్లు, ఇతర ప్రజాప్రయోజన పనుల కోసం జీవీఎంసీ సేకరించిన భూములు, ఇళ్లకు సంబంధించి ఇప్పటికీ టీడీఆర్‌లు, పరిహారం అందని కుటుంబాలు ఉన్నాయని పల్లా వివరించారు. బాధితుల వివరాలను గ్రామాల వారీగా సేకరించి గడువులోగా పరిష్కారం చూపాలని కోరగా, ప్రత్యేక పరిశీలన చేపట్టాలని కమిటీ సూచించింది.

### 35 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న అక్కిరెడ్డిపాలెం రైతులు

అక్కిరెడ్డిపాలెం గ్రామంలోని సర్వే నెంబర్లు 12పీ, 14పీ, 15పీ, 16పీ, 17పీలలో 1989లో వుడా (ప్రస్తుత వీఎంఆర్‌డీఏ) భూసేకరణ చేసిన భూములకు ఇప్పటికీ పూర్తి పరిహారం, ఇళ్ల స్థలాలు అందలేదని పల్లా వివరించారు. అవార్డు నెం.10/89 కింద భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ప్రత్యేక ఆడిట్ నిర్వహించి ఆరు నెలల్లో సమస్య పరిష్కరించాలని కమిటీ సూచించింది.

### ఉపాధి లక్ష్యాన్ని కోల్పోయిన అప్రెల్ పార్క్

యాదవ జగ్గరాజుపేట పరిధిలోని అప్రెల్ పార్క్‌లో 48 యూనిట్లలో కేవలం 14 మాత్రమే గార్మెంట్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, మిగిలిన యూనిట్లు మూతపడటం లేదా ఇతర కార్యకలాపాలకు మళ్లడం వల్ల వేలాది ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని పల్లా తెలిపారు. వినియోగంలో లేని యూనిట్లను రద్దు చేసి కొత్త గార్మెంట్ పరిశ్రమలకు కేటాయించాలని కోరారు. 90 రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని కమిటీ ఆదేశించింది.

### ఫార్మాసిటీ నిర్వాసితులకు ఇళ్లున్నా హక్కులు లేవు

అగనంపూడి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్లు 219, 222 నుంచి 228, 230, 231లో ఫార్మాసిటీ నిర్వాసితులకు కేటాయించిన ప్లాట్లు 22-ఏలో ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయని పల్లా తెలిపారు. 38 ప్లాట్లు కామన్ ఫెసిలిటీ స్థలాల్లో కేటాయించిన అంశాన్ని కూడా ప్రస్తావించారు. దీనిపై సమగ్ర సమీక్ష నిర్వహించి పరిష్కారం చూపాలని కమిటీ అధికారులకు సూచించింది.

### శ్రీ వరలక్ష్మి హౌసింగ్ కాలనీకి యాజమాన్య హక్కులు కల్పించాలి

వడ్లపూడి, యాదవ జగ్గరాజుపేట గ్రామాల్లోని శ్రీ వరలక్ష్మి హౌసింగ్ కాలనీ పరిధిలో దశాబ్దాలుగా నివసిస్తున్న కుటుంబాలకు యాజమాన్య హక్కులు లేకపోవడం అన్యాయమని పల్లా పేర్కొన్నారు. ఏపీఐఐసీ ప్రత్యేక క్రమబద్ధీకరణ పథకం తీసుకువచ్చి న్యాయమైన ధరతో పట్టాలు ఇవ్వాలని కోరారు.

### ప్రజాప్రయోజనాలకు ఉపయోగపడని ఏపీ రిఫ్రాక్టరీస్ భూములు

సనీవాడ, తలారివానిపాలెం, దువ్వాడ, అగనంపూడి ప్రాంతాల్లో ఏపీ రిఫ్రాక్టరీస్‌కు కేటాయించిన భూముల్లో అధికభాగం వినియోగంలో లేదని పల్లా తెలిపారు. మిగిలిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని కోరగా, సర్వే నిర్వహించాలని కమిటీ సూచించింది.

### మాస్టర్ ప్లాన్ పేరిట ప్రజలపై భారం వేయొద్దు

శీలానగర్ నుంచి లంకెలపాలెం వరకు రహదారిని 80 మీటర్లకు విస్తరించే ప్రతిపాదన వల్ల వందలాది వ్యాపారాలు, ఆస్తులు ప్రభావితమవుతాయని పల్లా వివరించారు. ప్రస్తుతం ఉన్న 60 మీటర్ల వెడల్పునే కొనసాగించాలని, అగనంపూడి నుంచి మధురవాడ వరకు మిక్స్‌డ్ జోన్‌గా ప్రకటించాలని కోరారు. ప్రజాభిప్రాయం తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కమిటీ అభిప్రాయపడింది.

### పారిశ్రామిక అభివృద్ధికి అవకాశం ఇవ్వాలి

పరవాడ ఇండస్ట్రియల్ పార్క్‌లోని ప్లాట్ నెం.100కు సంబంధించిన మహాలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ అంశాన్ని పల్లా కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. పరిశ్రమ స్థాపనకు అవకాశం కల్పించే దిశగా మానవీయ కోణంలో పరిశీలించాలని కోరారు.

### గంగవరం నిర్వాసిత మత్స్యకారులకు న్యాయం జరగాలి

జీవో నెం.26 ప్రకారం మత్స్యకార కుటుంబాలకు ఇవ్వాల్సిన రూ.10.50 కోట్ల జీవనోపాధి ప్యాకేజీ, ట్రాంక్విలిటీ బ్రేక్‌వాటర్ (జెట్టీ), పెండింగ్ ఉద్యోగాలు, ఇళ్ల స్థలాల కేటాయింపు అంశాలు ఇంకా పరిష్కారం కాలేదని పల్లా వివరించారు. గడువుతో కూడిన కార్యాచరణ రూపొందించాలని కమిటీ సూచించింది.

### గ్రామసభ తీర్మానాలకు గౌరవం ఇవ్వాలి

జగ్గరాజుపేట, చట్టివానిపాలెం, వడ్లపూడి, తుంగ్లాం, ఫకీర్‌టకియా, చినగంట్యాడ, తొకాడ గ్రామాల్లో 2018లో జరిగిన గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని పల్లా డిమాండ్ చేశారు. భూసేకరణ బాధితులకు హామీ ఇచ్చిన భూములను గుర్తించి కేటాయించాలని కోరారు. అన్ని అంశాలపై పిటిషన్స్ కమిటీ సానుకూలంగా స్పందించిందని, సంబంధిత శాఖలు నిర్దిష్ట గడువులతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు నివేదికలు సమర్పించాలని డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణంరాజు అధికారులను ఆదేశించినట్లు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ విష్ణుకుమార్ రాజు, భీమిలి ఎమ్మెల్యే శ్రీ గంటా శ్రీనివాసరావు, అనకాపల్లి ఎమ్మెల్యే శ్రీ కొణతాల రామకృష్ణతో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## కేంద్ర మంత్రి పదవికి జార్జి కురియన్ రాజీనామా

**ఢిల్లీ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి జార్జి కురియన్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజ్యసభ సభ్యత్వ పదవీ కాలం ముగియడం, ఈసారి బీజేపీ అధిష్ఠానం ఆయనను తిరిగి నామినేట్ చేయకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జార్జి కురియన్ సమర్పించిన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి భవన్ వర్గాలు ధ్రువీకరించాయి. ఇప్పటివరకు మోదీ క్యాబినెట్‌లో ఆయన మైనార్టీ వ్యవహారాల శాఖతో పాటు.. మత్స్య, పాడి, పశు పోషణ శాఖలకు కూడా సహాయ మంత్రి హోదాలో బాధ్యతలు నిర్వహించారు. జార్జి కురియన్ రాజ్యసభ ఎంపీ పదవీ కాలం గత ఆదివారం అంటే జూన్ 21న ముగిసింది. భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం.. పార్లమెంట్‌లో (లోక్‌సభ లేదా రాజ్యసభ) సభ్యుడిగా లేని వ్యక్తి గరిష్ఠంగా 6 నెలలు మాత్రమే మంత్రిగా కొనసాగే ఛాన్స్ ఉంటుంది. అయితే ఈసారి బీజేపీ ఆయనను తిరిగి రాజ్యసభకు పంపేందుకు మొగ్గు చూపకపోవడం తో, ఆయన తన పదవిని వదులుకోవాల్సి వచ్చింది. ప్రస్తుతం ఉన్న కేంద్ర మంత్రివర్గంలో ఏకైక క్రిస్టియన్ మంత్రి జార్జి కురియన్ మాత్రమే కావడం గమనార్హం. కేరళలో క్రైస్తవ ఓటు బ్యాంక్‌ను ఆకట్టుకునే క్రమంలో బీజేపీ ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించింది.

# ఘనంగా వారాల పండగ వేడుకలు !!





**మధురవాడ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** విశాఖపట్నం పరిసర ప్రాంతాల ఆరాధ్య దైవాలుగా భక్తుల పూజలు అందుకుంటున్న చంద్రంపాలెం జాతరగట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు, శ్రీ బంగారమ్మ అమ్మవార్ల వారాల పండగ మంగళవారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కటకిటలాడింది. ఉదయం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, సుగంధ జలాభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పట్నాల హరిప్రసాద్ శర్మ, మూర్తి శర్మలు వేదమంత్రోచ్చారణల నడుమ అభిషేకాలు నిర్వహించి, అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేక కుంకు మార్చనలు, పుష్పార్చనలు, నీరాజనాలు, మంత్రపుష్ప సమర్పణతో పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతి ఏడాది జ్యేష్ఠమాస శుక్లపక్ష పౌర్ణమికి ముందు వచ్చే మంగళవారం నిర్వహించే వారాల పండగలో భాగంగా మధ్యాహ్నం శ్రీ బంగారమ్మ అమ్మవారి జంగిడను గ్రామంలోని అమ్మవారి ఇంటి నుంచి మేళతాళాలు, సన్నాయి వాయిద్యాలు, మహిళల కోలాటాలు, కర్రసాము ప్రదర్శనలు, సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ శోభాయాత్ర బంగారమ్మ ఆలయానికి చేరుకోగా, అక్కడ భక్తులు పసుపు, కుంకుమలు సమర్పించి మొక్కులు చెల్లించారు. అనంతరం సాయంత్రం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జంగిడను సంప్రదాయ వాద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయానికి చేర్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పసుపు, కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారాల పండగ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదాల పంపిణీ నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రం పాలెం గ్రామ పెద్దలు, శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# గిరిజన రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన సదస్సు మరియు వ్యవసాయ పరికరాల పంపిణీ : జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ



**ఏ ఎస్ ఆర్ జిల్లా పాడేరు / జి మాడుగుల , జూన్ 23 ( మనం న్యూస్ ) :** గిరిజన ప్రాంతాల్లోని రైతుల జీవన ప్రమాణాలు పెంచేందుకు, ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని వారికి క్షేత్రస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి తిరుమాని శ్రీ పూజ, పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జి.మాడుగుల మండలం, గెమ్మెలి పంచాయితీ, పుత్తడి గొంది గ్రామంలో బీసీటీ కృషి విజ్ఞాన్ కేంద్రం,పొలాల పరిరక్షణ ప్రచారం ఖేత్ బచావో అభియాన్ – ట్రైబల్ సబ్ ప్లాన్ లో భాగంగా జరిగిన భారత ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన మండలి ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (న్యూ ఢిల్లీ) మరియు భాగవతుల చారిటబుల్ ట్రస్ట్ కృషి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కోఆర్డినేటెడ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ కింద గిరిజన ఉప ప్రణాళిక లో భాగంగా ఖేత్ బచావో అభియాన్" (నేలను రక్షించుకుందాం) పేరిట సామర్థ్యం పెంపొందింపు అవగాహన సదస్సు లో ఉచిత వ్యవసాయ పరికరాలు (ఇన్పుట్స్ ) పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ ఈ సదస్సును ఘనంగా నిర్వహించారు.ముందుగా ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గిరిజన రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు శాస్త్రవేత్తలు సూచించే ఆధునిక మేలైన యాజమాన్య పద్ధతులను అవలంబించి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. భూసార సంరక్షణ ప్రాముఖ్యతను వివరిస్తూ, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ, ప్రాకృతిక వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె రైతులకు కోరారు. గిరిజన ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలు వ్యవసాయ అనుబంధ రంగాల్లో మరింత ఎక్కువ చురుగ్గా పాలుపంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆమె ఆకాంక్షించారు. శాస్త్రవేత్తలు రూపొందించిన సరికొత్త వ్యవసాయ విజ్ఞాన సమాచార కరపత్రాలు, పుస్తకాలను కార్యక్రమంలో పాల్గొన్న అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. గిరిజన రైతులకు మేలైన



రకాల మొక్క జొన్న విత్తనాలు, ఆధునిక మొక్కజొన్న నాట్ల యంత్రాలు, వ్యవసాయ పనిముట్ల యంత్రలు , కొమ్మలు నరికే స్ప్రేయర్లు, 400 కోడి పిల్లలు, ఇతర అవసరమైన ఇన్‌పుట్లను జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా ఉచితంగా రైతులకు పంపిణీ చేశారు. వీటి ద్వారా జి మాడుగుల మండలం,గెమ్మిలి పంచాయతీ లోని 13 గ్రామాలకు చెందిన రైతులకు లబ్ధి చేకూరిందని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిటిసి డాక్టర్ శైలజ కుర్ర, డాక్టర్ మహేష్ సి మీనా నోడల్ అధికారి గిరిజన ఉపప్రణాళిక ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ న్యూఢిల్లీ, కేవీకే వ్యవసాయ శాస్త్రవేత్తలచే నేల సంరక్షణ, విత్తన శుద్ధి, పంటల మార్పిడి, దిగుబడులు పెంచే విధానాలపై క్షేత్రస్థాయి శిక్షణకు సంబంధించిన శాస్త్రవేత్తలు, సీనియర్ సైంటిస్ట్ ఉ హెడ్ డాక్టర్ ప్రసాద్ రావు, బి నాగేంద్ర ప్రసాద్, డాక్టర్ విజయ రాగ్ని, మండల తహసిల్దార్ రాజ్ కుమార్, జెమిని మాజీ సర్పంచ్, ఎంపీపీ,ఈ సదస్సులో వివిధ మండలాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన గిరిజన పురుష, మహిళా రైతులు, ప్రజాప్రతినిధులు, దీజు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విశాఖకు చెందిన యువ వైద్యుడు హైదరాబాద్‌లో సూసైడ్

**విశాఖ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** హైదరాబాద్‌లో విషాదకర ఘటన చోటుచేసుకుంది. మల్లాపూర్‌లోని రికవర్ ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ ఖాసిఫ్ అహ్మద్ (28) సోమవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఆసుపత్రిలోని స్టాఫ్ రూమ్‌లోనే ఆయన విషపూరిత ఇంజెక్షన్ తీసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. సోమవారం రాత్రి నుంచి డాక్టర్ ఖాసీఫ్ స్టాఫ్ రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో ఆసుపత్రి సిబ్బందికి అనుమానం కలిగింది. తలుపులు తట్టినా లోపలి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో, వారు తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లి చూడగా ఆయన విగతజీవుడిలా కనిపించారు. దీంతో సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. బాలాపూర్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం. సుధాకర్ వెల్లడించిన వివరాల ప్రకారం, డాక్టర్ ఖాసీఫ్ విషపూరిత ఇజెక్షన్ వేసుకోవడం వల్లే మరణించి ఉంటారని ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 194 కింద అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## కోర్టులో చరిత్ర సృష్టించిన ఏఐ.. లాయర్లను మట్టికరిపించి కేసు గెలిచింది

**ఢిల్లీ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** న్యాయరంగంలో కృత్రిమ మేధ (ఏఐ) కొత్త చరిత్ర సృష్టించింది. బ్రిటన్‌కు చెందిన గార్ఫీల్డ్ ఏఐ అనే ఏఐ ఆధారిత న్యాయసంస్థ.. నిజమైన న్యాయవాదులతో పోటీ పడి కోర్టు కేసులో విజయం సాధించింది. ప్రపంచంలో ఏఐ సాయంతో నడిచే సంస్థ నేరుగా గెలిచిన తొలి కేసుగా దీనిని భావిస్తున్నారు. ఫ్రీలాన్స్ హెచ్ఆర్ ప్రొఫెషనల్ టామిరెన్ కమల్ టాక్విడిర్‌కు ఒక హాస్పిటాలిటీ సంస్థ చెల్లించాల్సిన ఫీజులు ఎగ్గొట్టింది. దీంతో గార్ఫీల్డ్ ఏఐ సేవలను ఆమె ఆశ్రయించింది. కేవలం 400 పౌండ్ల (సుమారు రూ.50 వేల) చెల్లించి ఈ సేవలు పొందింది. ఏఐ సాయంతో ఈ కేసుకు సంబంధించిన పత్రాలు, సాక్షుల వాంగ్మూలాలు, ఇతర న్యాయపరమైన డాక్యుమెంట్లన్నీ గార్ఫీల్డ్ ఏఐ సంస్థ సిద్ధం చేసింది. విచారణ వేళ ఒక మానవ న్యాయవాదిని కోర్టులో వాదనలు వినిపించేందుకు నియమించింది. లండన్‌లోని వాండ్స్‌వర్త్ కౌంటీ కోర్టులో దాదాపు మూడు గంటలపాటు విచారణ జరిగింది. ఇరు పక్షాల తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. చివరికి కోర్టు టాక్విడిర్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆమెకు 7,000 పౌండ్ల (సుమారు రూ.8.8 లక్షలు) చెల్లించాలని ఆదేశించింది.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

- నిర్ణీత కాలపరిమితిలో ఛార్జ్‌షీట్లు దాఖలు చేయాలి
- సీసీ కెమెరాలు ఏర్పాటు తప్పనిసరి
- హెల్మెట్ వినియోగం పై విస్తృతంగా అవగాహన కల్పించాలి
- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ దిశానిర్దేశం



**శ్రీకాకుళం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** పోక్సో, మహిళలపై జరిగే నేరాలు మరియు ఇతర ముఖ్యమైన గ్రేవ్ కేసుల దర్యాప్తును అత్యంత ప్రాధాన్యతతో వేగవంతంగా పూర్తి చేసి,నిర్దేశించిన గడువులోపు ఛార్జ్‌షీట్లు కోర్టులకు దాఖలు చేయాలని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్., పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసుల పురోగతి, పెండింగ్ కేసులు దర్యాప్తు,ఛార్జ్‌షీట్ల స్థితి, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, గ్రేవ్,పోక్సో కేసులు, ఆస్తి నేరాలు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల అక్రమ రవాణా కేసులు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు తదితర ప్రాధాన్యత కలిగిన కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి కేసును నాణ్యతతో కూడిన దర్యాప్తు ద్వారా పూర్తి చేసి, నిందితులకు కోర్టుల్లో శిక్షలు పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలు సేకరించాలని సూచించారు. దర్యాప్తులో జాప్యం జరగకుండా పర్యవేక్షణ అధికారులు నిరంతరం సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత గడువులో ఛార్జ్‌షీట్లు కోర్టులకు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వారంట్ల అమలు, నాన్-బెయిలబుల్ వారంట్ల పెండింగ్ తగ్గింపు, రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై నిఘా, మిస్సింగ్ కేసుల పరిష్కారం, పెండింగ్ పిటిషన్ల విచారణ, ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు ఏర్పాటు.:-జిల్లాలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ముఖ్యమైన గ్రామాలు, గ్రామ కూడళ్లు (జంక్షన్లు), ప్రధాన రహదారులు మరియు ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరిగా చేపట్టాలన్నారు.

### హెల్మెట్ వినియోగం పై అవగాహన

అభయం హెల్మెట్ బ్యాంకు ద్వారా ప్రయాణ సమయంలో ప్రతి వాహన దారులు హెల్మెట్ ధారణ, ప్రమాదాలు నివారణ మైనర్ డ్రైవింగ్ క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని, సంకల్పం, నారీ శక్తి కార్యక్రమాలు ద్వారా గ్రామాలు, పట్టణాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, మత్తు పదార్థాల నియంత్రణ, మహిళల భద్రత, సైబర్ మోసాల నివారణపై అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా పోలీసు అధికారులు పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు కెవి రమణ, పి శ్రీనివాసరావు,డీఎస్పీలు డి లక్ష్మణరావు, గోవింద రావు, భాస్కర్ రెడ్డి, భవాని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ విశాలక్ష్మీ, పోలీసు లీగల్ ఎడ్వైజర్ యామిని,జిల్లా వ్యాప్తంగా ఉన్న సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాదం.. స్పందించిన మంత్రి లోకేశ్

**అనకాపల్లి , జూన్ 23 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పరవాడలోని జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మాసిటీలో మంగళవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. దక్షిణ్ ఎనర్జీ పరిశ్రమలో చోటుచేసుకున్న ఈ దుర్ఘటనలో ఇద్దరు కార్మికులు సజీవ దహనమవగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కార్మికుల మరణం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. "గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుంది" అని లోకేశ్ హామీ ఇచ్చారు.

ఈ ఘటనపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు కూడా విచారం వ్యక్తం చేశారు. పారిశ్రామిక ప్రాంతాల్లో కఠినమైన భద్రతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరాన్ని మాధవ్ నొక్కిచెప్పారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టారని, ప్రమాదంపై పూర్తిస్థాయిలో విచారణ జరుగుతోందని రమేశ్ బాబు తెలిపారు. కాగా, ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఇప్పటికే స్పందించి, మృతుల కుటుంబాలకు తమ సంతాపం ప్రకటించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో పాల్గొన్న మంత్రి నారా లోకేశ్



**అమరావతి , జూన్ 23 ( మనం న్యూస్ ) :** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్, ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా తన ఓటు వివరాలను బూత్ స్థాయి అధికారికి (బీఎల్ఓ) అందజేశారు. మంగళవారం ఉండవల్లిలోని తన నివాసానికి వచ్చిన బీఎల్ఓకు ఆయన అవసరమైన పత్రాలను, సమాచారాన్ని సమర్పించారు. భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపట్టిన "ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ 2026" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా లోకేశ్ పిలుపునిచ్చారు. పారదర్శకమైన, కచ్చితమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రజలందరూ సహకరించాలని, తమ ఓటు వివరాలను సరిచూసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గ శాసనసభ్యుడిగా లోకేశ్ స్వయంగా ఈ ప్రక్రియలో పాల్గొని ప్రజలకు ఆదర్శంగా నిలిచారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం అధికారులు ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్లను తొలగించడంతో పాటు, అర్హులైన నూతన ఓటర్ల నమోదును చేపడుతున్నారు. అభ్యంతరాలు పరిశీలన అనంతరం జులై 21న ముసాయిదా జాబితాను, సెప్టెంబర్ 22న తుది ఓటర్ల జాబితాను అధికారికంగా విడుదల చేయనున్నారు.

# దేశ రాజధాని ఢిల్లీని ముంచెత్తిన దుమ్ము తుపాను

**ఢిల్లీ , జూన్ 23 ( మనం న్యూస్ ) :** దేశ రాజధాని ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. మంగళవారం మధ్యాహ్నం గురుగ్రామ్ సహా ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలోని పలు ప్రాంతాలను తీవ్రమైన దుమ్ము తుపాను ముంచెత్తింది. దీని ప్రభావంతో దట్టమైన ధూళి మేఘాలు కమ్ముకోవడమే కాకుండా, బలమైన ఈదురుగాలులు వీచాయి. పలుచోట్ల ఉరుములతో కూడిన వర్షం కురవడంతో ఎండ తీవ్రత నుంచి ప్రజలకు తాత్కాలిక ఉపశమనం లభించింది. ఈ దుమ్ము తుపాను కారణంగా పలు ప్రాంతాల్లో ఎదురుగా ఉన్నవి కూడా కనిపించలేదు.

గురుగ్రామ్‌లో ప్రారంభమైన ఈ తుపాను క్రమంగా ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్ పరిసర ప్రాంతాలకు విస్తరించింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించిన వివరాల ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వరకు నమోదైంది. దీని ఫలితంగా వ్యవసాయ భూముల వంటి ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 39.8 డిగ్రీల సెల్సియస్ నుంచి ఏకంగా 28.8 డిగ్రీలకు పడిపోయింది. ఈ వాతావరణ మార్పులకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఐఎండీ ఢిల్లీ-ఎన్సీఆర్‌కు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే కొద్ది గంటల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 80-100 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ప్రజలు ఇళ్లకే పరిమితం కావాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు సూచించారు. రానున్న రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 39-41 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.

# ప్రకృతి వ్యవసాయంతో పశుగ్రాస భద్రతకు శ్రీకారం

- పచ్చిమేత కొరత నివారణకు చర్యలు
- వర్షాభావాన్ని అధిగమించేందుకు పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రణాళిక
- కరపత్రాలను విడుదల చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి / విశాఖపట్నం, జూన్ 23 ( మనం న్యూస్ ) :**రాష్ట్రంలో రానున్న వ్యవసాయ సీజన్‌లో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాల నేపథ్యంలో పశుసంపద రక్షణ, పశుపోషకుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ చేపట్టింది. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పశువులకు పచ్చిమేత కొరత తలెత్తకుండా చూడాలనే లక్ష్యంతో పశుసంవర్ధక శాఖ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పశుగ్రాసాల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా "ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎండీఎస్)" విధానంపై రూపొందించిన అవగాహన కరపత్రాలను రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం విజయవాడలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయంతో పాటు పశుసంపదపై కూడా పడుతున్న నేపథ్యంలో రైతులు, పశుపోషకులు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ ప్రకృతి వ్యవసాయ సాంకేతికతలను అనుసరించడం ద్వారా మెరుగైన పశుగ్రాస దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. పచ్చిమేత లభ్యత, పశుగ్రాస నిల్వ, తాగునీటి వసతులు, పశుసంరక్షణ చర్యలపై సమగ్ర సమాచారం అందించేందుకు ఈ కరపత్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ద్వారా రైతులు, పశుపోషకులకు ఈ కరపత్రాలను పంపిణీ చేసి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. పశుసంపద పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా పశుపోషకులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర నాయుడు మాట్లాడుతూ వాతావరణ మార్పుల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం ద్వారా పశుసంపదను సంరక్షించుకోవచ్చన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు, పశుపోషకులకు అవగాహన కల్పించేందుకు ఈ కరపత్రాలను ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర నాయుడు, శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరవాడ ఫార్మాసిటీలో అగ్నిప్రమాద ఘటనపై అనకాపల్లి ఎంపీ దిగ్భ్రాంతి

- సహాయక చర్యలు వేగవంతం చేయాలి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సిఎం రమేష్

**అనకాపల్లి , జూన్ 23 ( మనం న్యూస్ ) :** అనకాపల్లి జిల్లా పరవాడ ఫార్మాసిటీలోని దక్షిణ్ ఎనర్జీ సంస్థలో జరిగిన అగ్నిప్రమాద ఘటనపై రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం. రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందడం అత్యంత బాధాకరమని మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాద ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా అధికారుల ద్వారా తెలుసుకుని సహాయక చర్యలను మరింత వేగవంతం చేయాలని అధికారులను కోరారు. క్షతగాత్రులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించి అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అధికారులతో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను మరింత కట్టుదిట్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని, అవసరమైన సహాయ చర్యలు చేపట్టేందుకు సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.



## ఆగ్రో ఫారెస్ట్ మొక్కల పంపిణీ తో రైతులకు ప్రోత్సాహం



**అనంతగిరి , జూన్ 23 ( మనం న్యూస్ ) :** అనంతగిరి మండలం, పెదకోట పంచాయతీలో సభలు ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆగ్రో ఫారెస్ట్ మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు బీడు భూములను సద్వినియోగం చేసుకోవాలని ఉద్దేశంతో రైతులకు ఎకరాకు 100 మొక్కలు చొప్పున పంపిణీ చేశారు ఈ సందర్భంగా రైతులకు కొబ్బరి, జామ, టేకు, సపోటా, సీతాఫలం మొక్కలను అందజేశారు ప్రధాన పంటగా కొబ్బరితో పాటు అంతర పంటలుగా మామిడి 30, జామ 10, టేకు 30, సపోటా 10, సీతాఫలం 10 మొక్కలను క్లస్టర్ కోఆర్డినేటర్ మాణిక్యం మొక్కల పెంపకం చేశారు. ఈ మొక్కల పెంపకం ద్వారా రైతులకు దీర్ఘకాలిక ఆదాయం లభించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అన్నపూర్ణాదేవి, రైతులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# అదానీ గంగవరం పోర్ట్ సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు

**విశాఖపట్నం , జూన్ 23 ( మనం న్యూస్ ) :** భారతదేశంలోనే అత్యంత లోతైన మరియు అత్యాధునిక ఓడరేవులలో ఒకటైన అదానీ గంగవరం పోర్ట్, ప్రజా మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రజారోగ్య పరిరక్షణ లక్ష్యంగా చేపట్టిన ప్రభావవంతమైన సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) కార్యక్రమాల ద్వారా సామాజిక అభివృద్ధి మరియు సామాజిక బాధ్యత పట్ల తన నిబద్ధతను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన గాజువాక నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మరియు అదానీ గంగవరం పోర్ట్ యాజమాన్య ప్రతినిధుల సమక్షంలో జల్లారిపల్లిపాలెంలో సామాజిక అభివృద్ధి పనులకు సంబంధించిన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజల సమక్షంలో ప్రము ఖులు, అలాగే పోర్ట్ మరియు అదానీ ఫౌండేషన్‌కు చెందిన ఉన్నతాధి కారులు కలిసి స్మారక శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఇదే సందర్భంలో, గంగవరం లోని జివిఎంసి (గ్రౌండ్ మరియు జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల వద్ద రెండు ఆర్‌ఓ ( రివర్స్ ఆస్మోసిస్) నీటి శుద్ధి ప్లాంట్లను ప్రారంభిం చారు. ఈ సదుపాయాల ద్వారా స్థానిక ప్రజలకు మరియు పాఠశాల విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు మరింత సులభంగా అందుబాటులోకి వస్తుందని ఆశిస్తున్నారు. ఈ పోర్ట్, జలారి పల్లిపాలెం మరియు దిబ్బపాలెం సహా సమీప గ్రామాలలో తన శుభ్రమైన నీటి సరఫరా నెట్వర్క్‌ను విస్తరించింది. తద్వారా మత్స్యకారులకు, స్థానిక కుటుంబాలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరాను అందిస్తోంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు, కమ్యూనిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇది సామాజిక అభివృద్ధి, సంక్షేమం పట్ల అదానీ గంగవరం పోర్ట్ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మెరుగైన మౌలిక సదుపాయాలు, విద్య ద్వారానే సామాజిక అభివృద్ధి సాధ్యమని నొక్కి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, అదానీ ఫౌండేషన్ వంటి




కార్పొరేట్ భాగస్వాములతో సమన్వయంతో విద్యా, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమాలపై అదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ, "మా చుట్టూ ఉన్న సమాజాలకు అర్థవంతంగా తోడ్పడటం మాకు గర్వకారణం. రోడ్డు భద్రత అయినా, ఆరోగ్య సంరక్షణ అయినా, నిరంతర సీఎస్ఆర్ ప్రయత్నాల ద్వారా సురక్షితమైన, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. మా బృందాలకు, కమ్యూనిటీ భాగస్వాములకు వారి అచంచలమైన మద్దతుకు ధన్యవాదాలని పేర్కొంది.




WANTED REPORTERS
మనం
జనం కోసం అక్షర యజ్ఞం...
రెండు తెలుగు రాష్ట్రాల్లో తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకుని ప్రజల గొంతుకై కొనసాగుతున్న మనం తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. స్థానిక సమస్యలపై అవగాహన కలిగి తెలుగు భాషపై పట్టున్నవారు సంప్రదించగలరు..
కావలసిన జిల్లాలు
విశాఖపట్నం , అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు
పైన పేర్కొన్న జిల్లాలకు వాటి పరిధిలోని మండలాలకు రిక్రూట్మెంట్ జరుగుతుంది.
ఆసక్తి కలవారు సంప్రదించగలరు
విలేకరులు కావలెను (కాంటాక్ట్ ఇమీడియెట్లీ)
ఎం.వి.ఎస్.జి. తిలక్, ఉత్తరాంధ్ర రీజినల్ బ్యూరో చీఫ్
e-mail id : journalist.tilak03@gmail.com
సంప్రదించాల్సిన నెంబరు : 94945 24365

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం

### మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై పెందుర్తి పోలీసుల అవగాహన

**పెందుర్తి , జూన్ 23 ( మనం న్యూస్ ) :** పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ పెందుర్తి పొలగానిపాలెం కి వెళ్లే దారిలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహాన్ని (బాయ్స్ హాస్టల్) సందర్శించి విద్యార్థులతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "క్రమశిక్షణ తో కూడిన చదువు, మంచి నడవడిక మరియు సరైన లక్ష్యంతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతు ందన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచి స్తూ, వాటి వల్ల ఆరోగ్యం, విద్య, కుటుంబం మరియు సమాజంపై కలిగే దుష్పరి



ణామాలను పలు ఉదాహరణలతో వివరించారు. మత్తు పదార్థాల విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. అదేవిధంగా, ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పిం చారు. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీలు, బ్యాంక్ వివరాల దుర్వినియోగం, సోషల్ మీడియా మోసాలు వంటి వాటి గురించి వివరించి, వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా తల్లిదండ్రులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించి, డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తంగా ఉండేలా ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. "అవగాహనే రక్షణ -- అప్రమత్తతే భద్రత", "మత్తుకు దూరం... భవిష్యత్తుకు చేరువ", "సైబర్ మోసాలకు నో చెప్పండి - సురక్షిత డిజిటల్ జీవితాన్ని ఎంచుకోండి" అనే సందేశాలతో విద్యార్థులను చైతన్యపరిచారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, మత్తు పదార్థాల నిర్మూలన మరియు సైబర్ నేరాల నివారణలో పోలీసులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.